నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 3 సంచిక: 192 గురువారం, 07 నవంబర్, 2024 పేజీలు - 4 వెల : 3/-







## కేశవాపురం వద్దు.. మేఘా కాంట్రాక్టు రద్దు

కోట్లతో టెండర్లను పిలిచేందుకు వాటర్‌బోర్డు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**మల్లన్నసాగర్ నుంచి నేరుగా జంట జలాశయాలకే!**
**బీఆర్ఎస్ హయాంలో కేశవాపురం డిజైన్**
**రూ.4,777.59 కోట్లకు పరిపాలన అనుమతి**
**రూ.3,918 కోట్లకు పనులు దక్కించుకున్న మేఘా**
**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అంచనాలను**
**ప్రస్తుత ధరల ప్రకారం పెంచాలని కోరిన సంస్థ**
**తిరస్కరిస్తూ టెండరును రద్దు చేసిన సర్కారు**
**కొత్త ప్రతిపాదనతో ప్రభుత్వానికి 2వేల కోట్ల ఆదా**



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, నవంబరు 6 గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి అప్పగించిన కేశవాపురం రిజర్వాయర్ నిర్మాణ పనుల ఒప్పందాన్ని రేవంత్ సర్కారు రద్దు చేసింది. ఈ రిజర్వాయర్ నిర్మాణం అధిక వ్యయంతో కూడుకున్నది కావడంతో మొత్తంగా కేశవాపురం జలాశయం ప్రతిపాదనను కూడా రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతోనే హైదరాబాద్ జంట నగరాలకు తాగునీరు అందించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టేందుకు సిద్ధమైంది. గత ప్రభుత్వం.. హైదరాబాద్ జంట నగరాలకు తాగునీటిని అందించే ఉద్దేశంతో కేశవాపురం రిజర్వాయర్‌ను నిర్మించాలని నిర్ణయించింది. గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టు కింద 10 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించేలా చర్యలు చేపట్టింది. కొండపోచమ్మ సాగర్ నుంచి కేశవాపురం జలాశయానికి, అక్కడి నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని తరలించేలా ప్రాజెక్టు రూపకల్పన జరిగింది. ఇందుకోసం రూ.4777.59 కోట్ల అంచనాలతో కేశవాపురం వద్ద నిర్మించాలనుకున్న జలాశయ నిర్మాణానికి2018 ఫిబ్రవరి 3న అప్పటి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. దీంతో టెండర్లను ఆహ్వానించగా.. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ రూ.3918 కోట్లకు పనులు దక్కించుకుంది. హైబ్రిడ్ యాన్యుటీ పద్ధతిలో పదేళ్ల పాటు రూ.6891 కోట్లకు పైగా చెల్లింపులు చేసేందుకు వాటర్‌బోర్డుతో ఒప్పందం కూడా చేసుకుంది. ఆరేళ్లుగా పనులు చేపట్టని సంస్థ.. గత ప్రభుత్వంలో ప్రతిపాదించిన డిజైన్ల ప్రకారం ప్రాజెక్టు అమలు చేయాలంటే అటవీ భూములు, రక్షణ భూములను సేకరించాల్సి రావడం, అలైన్‌మెంట్ సమస్యలు, భూసేకరణ చిక్కులు ఉండటంతో ఆరేళ్లుగా ప్రాజెక్టు పనులు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. వాటర్‌బోర్డు, రెవెన్యూ అధికారులు సకాలంలో భూసేకరణ పూర్తి చేయలేదు. పైగా అప్పటి ప్రభుత్వం కూడా రిజర్వాయర్ నిర్మాణానికి పెద్దగా ఆసక్తి చూపలేదు. కేంద్ర ప్రభుత్వం 1011ఎకరాల భూములిచ్చినా.. అందులో నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించలేదు. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్‌మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. టెండర్ ఖరారయ్యాక కూడా మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ఆరేళ్లుగా ఎలాంటి పనులు చేపట్టలేదు. ఈ క్రమంలో 2017 నాటి ఎస్ఎసఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని, 2024 ఎస్ఎసఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని ఆ కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. అయితే ప్రభుత్వం రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటివరకు పనులు చేపట్టని కారణంగా మేఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేసింది. కేశవాపురం జలాశయం నిర్మాణం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో పాత ప్రతిపాదనలను పక్కన పెట్టి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఉండేలా కొత్త ప్రాజెక్టును రూపొందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త ప్రాజెక్టుతో రూ.2 వేల కోట్ల ఆదా.. కొత్త ప్రతిపాదనల ప్రకారం హైదరాబాద్ నీటి అవసరాలను తీర్చడం కోసం చేపట్టిన గోదావరి ఫేజ్-2 పథకంలోని మల్లన్నసాగర్ ,హిమాయత్ సాగర్‌లకు గోదావరి నీటిని మళ్లిస్తారు. హైదరాబాద్‌కు 10 టీఎంసీలు, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలకు 5 టీఎంసీల నీరు అందించడంతో పాటు ఇతర అవసరాలు తీర్చడానికి మల్లన్నసాగర్ నుంచి 15 టీఎంసీల నీటిని తరలించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు ఇటీవలే క్యాబినెట్ ఆమోదం కూడా తెలిపింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి సుమారు రూ.2 వేల కోట్ల ఆదా అవుతుందని అంచనా వేశారు. గత ప్రభుత్వ డిజైన్ ప్రకారం ఆరుసార్లు నీటిని ఎత్తిపోసి హైదరాబాద్‌కు నీటిని తరలించాల్సి ఉండగా.. గోదావరి ఫేజ్-2 ప్రతిపాదన ప్రకారం కేవలం రెండుసార్లు మాత్రమే నీటిని ఎత్తిపోస్తే సరిపోతుంది.

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో నీరు రానుంది. దీంతో నిర్వహణ వ్యయం, విద్యుత్ భారం కూడా తగ్గుతాయి. ఇప్పటి వరకు వెయ్యి లీటర్ల నీటికి వాటర్‌బోర్డు రూ.48 ఖర్చు చేస్తుండగా.. గోదావరి ఫేజ్-2తో ఈ ఖర్చు రూ.44కు తగ్గనుంది. హైదరాబాద్ మహా నగర తాగునీటికి కీలకంగా భావిస్తున్న గోదావరి ఫేజ్-2 పనులకు త్వరలోనే రూ.5560 కోట్లతో టెండర్లను పిలిచేందుకు వాటర్‌బోర్డు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## భారత్-అమెరికా బంధంపై ప్రభావమెంత..?

వాషింగ్టన్, నవంబరు 6: రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ట్రంప్ 'అమెరికా ఫస్ట్' విధానాన్ని గట్టిగా సమర్థిస్తున్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా మధ్య సంబంధాలను ఆయన ఎలా ముందుకు తీసుకెళ్తారనే అంశం ఇప్పుడు ఆసక్తిగా మారింది. భారత ప్రధాని నరేంద్ర మోదీతో ట్రంప్‌కు మంచి సాన్నిహిత్యమే ఉంది. గతంలో 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' వంటి హైప్రొఫైల్ కార్యక్రమాల్లో ఇరువురు నేతలూ తమ స్నేహాన్ని చాటుకున్నారు. అయితే.. ట్రంప్ మాత్రం భారత వాణిజ్య విధానాలను 'టారిఫ్ కింగ్'గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో ఆయన రెండో దఫా పాలన భారత్‌కు కొత్త సవాళ్లను, అవకాశాలను తెచ్చిపెడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అవేమిటో చూద్దాం..

## బాగా చదువుకున్నవారే మోసపోతున్నారు

**సైబర్ నేరాలను నివారించడం కేవలం పోలీసుల విధి కాదు**
**కీలక సూచనలు చేసిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్**




సైబర్ నేరాలు నానాటికీ పెరుగుతున్నాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ ఏడాది సైబర్ నేరాలు 24% పెరిగాయని సీపీ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కువగా 36 రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. 'డిజిటల్ అరెస్టులు' ఇటీవల తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సీవీ ఆనంద్ అన్నారు. అంతేకాకుండా, బాగా చదువుకున్నవారే సైబర్ నేరస్థుల ఉచ్చులో చిక్కుకుని మోసపోతున్నారని సీపీ చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు రూ.35.8 కోట్లను బాధితులకు తిరిగి ఇచ్చామని ఆయన వెల్లడించారు. సైబర్ నేరాలను అరికట్టడం కేవలం పోలీసుల డ్యూటీ మాత్రమే కాదని, కలిసికట్టుగా పనిచేస్తేనే సైబర్ నేరగాళ్లను ఎదుర్కోగలమని ఆయన అన్నారు. సైబర్ కేసుల్లో నిందితులను అరెస్టు చేయడం సవాల్‌గా మారిందని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. వారు ఎక్కడో ఉండి మోసం చేస్తారని, చిరునామాలను కనుగొని తెలంగాణ పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు వెళ్తే కొన్నిసార్లు అక్కడి స్థానికులు దాడి చేస్తున్నారని సీపీ తెలిపారు. ఇటీవల రాజస్థాన్‌లో 28 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశారని ఆయన తెలిపారు. వారందరూ దేశవ్యాప్తంగా 243 కేసుల్లో నిందితులుగా ఉన్నారని, అందులో 28 కేసులు తెలంగాణలోనే ఉన్నాయని సీవీ ఆనంద్ వివరించారు. హైదరాబాద్‌లో హాక్ 2.0 పేరుతో నిర్వహిస్తున్న సైబర్ సెక్యూరిటీ సమ్మిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబు.. బుధవారం (నవంబర్ 6) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. 'సైబర్ నేరస్థులు సుదూర ప్రాంతాల్లో కూర్చొని నేరాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారిని అరెస్టు చేయడం సవాళ్లతో కూడుకున్న పని. చాలా సవాళ్ల మధ్య సైబర్ నేరగాళ్లను తెలంగాణ పోలీసులు పట్టుకువస్తున్నారు' అని సీవీ ఆనంద్ తెలిపారు సైబర్ నేరాలను కట్టడి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. హాక్ సమ్మిట్‌లో నిపుణులు ఇచ్చే సూచనలు సైబర్ సెక్యూరిటీలో కీలకం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 'రియల్ గ్లోబల్ సైబర్ సిటీ'గా హైదరాబాద్ రూపొందుతోందని ఆయన చెప్పారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం రూపొందించిన వీడియోలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సమ్మిట్‌లో సీపీ సీవీ ఆనంద్‌తో పాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ పాల్గొన్నారు.

## తెలంగాణకు రెయిన్ అలర్ట్



తెలంగాణలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు కీలక అప్డేట్ ఇచ్చారు. రాష్ట్రంలో నేటి నుంచి నాలుగు రోజులు పాటు వర్షాలు కురుసే ఛాన్స్ ఉందని అన్నారు. నైరుతి బంగాళాఖాతంలో నేడు సాయంత్రం మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో తెలంగాణతో పాటు ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. తెలంగాణలోని దక్షిణ, తూర్పు తెలంగాణ జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆయా జిలాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అన్నారు. నవంబర్ 7 నుంచి 11 వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలకు చాన్స్ ఉన్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో నవంబర్‌లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆశించిన దానికంటే అధిక వర్షాలు నమోదైనట్లు వాతారవణశాఖ అధికారులు తెలిపారు. ఇక గతకొన్ని రోజులుగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. గడిచిన వారం రోజులుగా చలిగాలులు పెరిగాయి. అనేక ప్రాంతాల్లో 18 డిగ్రీల లోపుగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. రంగారెడ్డి జిల్లా తాళ్లపల్లిలో బుధవారం 14.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా.. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలలో 14.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు హెచ్చరించారు. పగలు ఎండలు బాగానే ఉంటున్నప్పటికీ సాయంత్రం తరువాత చలిగాలులు మొదలవుతున్నాయి. పగలు కొన్ని జిల్లాల్లో 33 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. రాత్రి సమయాల్లో 18 డిగ్రీల దిగువకు పడిపోతున్నాయి. దీంతో రాత్రి వేళ బయటకు వచ్చేందుకు జనం బయపడుతున్నారు. సీజన్ ఆరంభంలోనే చలి వణికిస్తుండడంతో ఇంకా రాబోయే రోజులు ఎలా ఉంటాయోనని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యలు సూచిస్తున్నారు. చలిని తట్టుకునే దుస్తులను ధరించాలని చెబుతున్నారు.

## యాదగిరిగుట్ట ఆలయంలో కుంగిన ఫ్లోరింగ్!

యాదాద్రి, నవంబరు 6 తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణంలో నాణ్యతా లోపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ఆలయం దక్షిణ భాగంలోని తిరువీధుల్లో ప్రాకార మండపం వెలుపల ఉన్న ఫ్లోరింగ్ కుంగిపోయింది. 50 మీటర్ల మేర ఫ్లోరింగ్ రెండు అంగుళాల వరకు కుంగింది. దీంతో ప్రధానాలయానికి ఎటువంటి ప్రమాదం లేదని ఆలయ అధికారులు చెప్పారు. గత ప్రభుత్వం 2016లో ఆలయ ఉద్ఘాటన చేయాలని నిర్ణయించింది. ప్రధానాలయం పునర్నిర్మాణంతో పాటు ఆలయ విస్తరణకు దాదాపు రూ.1300 కోట్లతో పనులు చేపట్టారు. ఆరేళ్ల పాటు ఈ పనులు కొనసాగగా, 2022 మార్చి 28న ఉద్ఘాటన జరిగింది. ఆలయం పునర్నిర్మాణానికి ముందు 1.20 ఎకరాలు ఉన్న కొండను పూర్తిగా చదును చేయడంతో ప్రధానాలయ ప్రాంగణం 4.20 ఎకరాలకు చేరింది. ప్రాంగణంలో స్వామివారి ప్రధానాలయంతో పాటు సప్తగోపురాలను నిర్మించారు. ఆలయం దక్షిణ భాగంలోని ప్రాకార మండపంలో వేసవిలో భక్తుల కాళ్ల కింద వాడిన మ్యాట్లు, వంట చెరకు వేయడంతో చెత్త పేరుకుపోయింది. దీనికి తోడు ఇసుక నిండిపోయి కోతులకు ఆవాసంగా మారింది. అదేవిధంగా రిటైనింగ్ వాల్‌కు ఒక చోట బండలు ఊడిపోయాయి. ఆలయ పునర్మిర్నాణంలో దక్షిణ భాగంలో మట్టితో విస్తరించగా ప్రాకార మండపం వెలుపల ఉన్న ఫ్లోరింగ్ (నల్లరాతి శిలలు) సుమారు 50 మీటర్ల పొడవున రెండు అంగుళాల లోతుకు కుంగింది. విస్తరణ సమయంలోనూ ఇదే ప్రదేశంలో కుంగిపోగా అప్పట్లో మరమ్మతులు చేపట్టారు. మళ్లీ అక్కడే కుంగి కొన్ని నాపరాళ్లు పగిలిపోయాయి. సేవల్లో సంప్రదాయానికి తిలోదకాలు ఆలయంలో నిత్య కల్యాణోత్సవం, వెండి జోడు సేవలు నిర్వహించే క్రమంలో సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నారు. భక్తులతో నిర్వహించే ఆర్జిత సేవలకు ఆలయం చుట్టూ తిరగాల్సి ఉంది. ఆలయం విస్తరణకు ముందు దక్షిణ భాగంలో సేవలతో పాటు భక్తులకు వెళ్లేందుకు వీల్లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ పునర్మిర్నాణంలో భాగంగా దక్షిణ భాగాన్ని విస్తరించారు. అయినా ఆలయ సంప్రదాయం ప్రకారం సేవలు నిర్వహించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆలయంలోకి దిగే మెట్లు కూడా ఎక్కువగా ఉన్నందున సేవలను తరలించేందుకు అవకాశం తక్కువగా ఉంది. దీంతో సంప్రదాయబద్ధంగా స్వామివారి సేవలు ఆలయం చుట్టూ తిరగాల్సి ఉన్నప్పటికీ అమలు కావడం లేదు. గతంలో కురిసిన వర్షాలకు.. 2022 మేలో కురిసిన భారీ వర్షాలకు ఆలయ పునర్నిర్మాణ పనుల్లో లోపాలు బయటపడ్డాయి. తిరువీధుల్లో కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా దక్షిణ దిశలోని ఫ్లోరింగ్ దెబ్బతింది. ఈ ప్రాంతంలో సిమెంటు, మైనంతో పాటు కొన్ని చోట్ల సీసం నింపారు. రెండో ఘాట్‌కు అనుబంధంగా నిర్మించిన రోడ్డు కుంగింది. అష్టభుజి ప్రాకార మండపంలో వర్షపు నీటితో లీకేజీ ఏర్పడింది. లీకేజీలకు ఆస్కారం లేకుండా సిమెంటు, రసాయనాల మిశ్రమంతో గ్యాపులను పూడ్చారు. నిర్మాణ లోపాలను సరిదిద్దేందుకు చర్యలు చేపట్టినప్పటికీ మరోసారి నాణ్యతా లోపం బయటపడడం గమనార్హం.

# గీతం విద్యార్థికి రూ.60 లక్షల గరిష్ట వార్షిక వేతనం

**- విజయవంతంగా కొనసాగుతున్న ప్రాంగణ నియామకాలు**





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రూ.51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్ కు ఎంపికైన ఇద్దరు గీతం విద్యార్థులు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోసారి ప్రాంగణ నియామకాలలో మేటిగా నిరూపించుకుంది. ప్రతిష్టాత్మక బహుళజాతి సంస్థల భాగస్వామ్యంతో విశేష విజయాలను ప్రదర్శిస్తూ, 2024-25 విద్యా సంవత్సరానికి ప్రాంగణ నియామకాలలో మరోసారి తన సత్తా చాటింది. ఆకట్టుకునే అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనం రూ.60 లక్షలతో ఒక విద్యార్థిని ఎంపిక కాగా, మరో ఇద్దరు రూ.51 లక్షల గరిష్ఠ వార్షిక వేతనానికి ఎంపికయ్యారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని యర్రం అనూష అట్లాసియన్ లో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా గౌరవనీయమైన స్థానాన్ని సంపాదించుకుని, రూ.60 లక్షల వార్షిక వేతనాన్ని పొందనుంది. అంతేగాక, తన తోటి విద్యార్థిని కొత్రపాటి సమీనాతో కలిసి మైక్రోసాఫ్ట్ లో రూ.51 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఎంపికైంది. ఈ ప్లేస్ మెంట్ సీజన్ లో గీతం విద్యార్థుల విజయం వారి కృషిని మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయం యొక్క బలమైన పరిశ్రమ-విద్యా సంబంధ అనుబంధాలను, అధిక నాణ్యత గల విద్యను అందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇతర బహుళ జాతి సంస్థల ప్రాంగణ నియామకాలలో కూడా గీతం విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. సిలికాన్ ల్యాబ్ గీతం విద్యార్థి ఒకరిని రూ.22 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేయగా, పెగా సిస్టమ్స్ ఏడుగురు విద్యార్థులకు రూ.15.48 లక్షలు, డెలివరూ ముగ్గురుకి రూ.12.07 లక్షలు, ఒరాకిల్ ఐదుగురికి రూ.10 లక్షలు, రిలయన్స్ జియో బీపీ ఒక విద్యార్థికి రూ.9 లక్షలు, డెలాయిట్ పీపీవో ఐదుగురికి రూ.8.64 లక్షలు, ఏషియన్ పెయింట్స్ ముగ్గురుకి రూ.8.5 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 14 మందికి రూ.8.29 లక్షలు, నౌకరీ.కామ్ ఒక్కరికి రూ.7 లక్షలు, పీజీఎస్ ముగ్గురు విద్యార్థులకు రూ.8 లక్షలు, కీలూప్ ఆరుగురికి రూ.7.2 లక్షలు, వయాప్లస్ ఐదుగురికి రూ.7 లక్షలు, హెచ్ అండ్ ఆర్ బ్లాక్ నలుగురుకి రూ.5.27 లక్షలు, మ్యూసిగ్మా 17 మందికి రూ.5 లక్షలు, ఈవై జీడీఎస్ 49 మందికి రూ.4.83 లక్షలు, యాక్సెంచర్ 92 మందికి రూ.4.5 లక్షలు, టెక్ మహీంద్రా 85 మంది విద్యార్థులను రూ.4 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేశాయి. కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి ప్రస్తుత ప్లేస్ మెంట్ సీజన్ పై స్పందిస్తూ, 'ఈ ఏడాది మా ప్రాంగణ నియామకాలను అట్లాసియన్, మైక్రోసాఫ్ట్, సిలికాన్ ల్యాబ్స్, పెగా సిస్టమ్స్ వంటి ప్రముఖ బహుళ జాతి కంపెనీలతో ప్రారంభించడం ఆనందంగా ఉంది. మా విద్యార్థులు తమ అసాధారణ నైపుణ్యాలను, పరిశ్రమ అవసరాలను తీర్చడానికి సంసిద్ధతను నిరంతరం ప్రదర్శిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. ఈ అద్భుతమైన ప్రాంగణ నియామకాల గణాంకాలు విద్యా నైపుణ్యం (అకడమిక్ ఎక్సలెన్స్) పట్ల గీతం అంకితభావాన్ని, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ లో విజయవంతమైన కెరీర్ కోసం విద్యార్థులను సిద్ధం చేయడంలో దాని నిబద్ధతను చాటి చెబుతున్నాయి.

## పశువులకు వచ్చే వ్యాధులను అరికట్టాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలో పశు వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి పశువులకు కాలానుగుణంగా వేయవలసిన వ్యాక్సినేషన్ వివరాలను అడిగి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్య సేవల విభాగం పశు సంవర్ధక కార్యకలాపాలను మెరుగుపరచడం మరియు విస్తరించడం మరియు నాణ్యమైన పశు వైద్య సేవలను అందించడంపై దృష్టి పెడుతుంది. డిపార్ట్మెంట్ డెయిరీ (పాల ఉత్పత్తులు) మరియు పశుగ్రాసం, పౌల్ట్రీ, పందుల పెంపకం మరియు మేకల పెంపకం, ఉత్పత్తులు, శిక్షణ మరియు ఆరోగ్య సేవల అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పశు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారు ఛట్ పూజ సందర్భంగా చెరుకు పంపిణీ.



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఉత్తరాది ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఛట్ పూజ సందర్భంగా, పటాన్చెరు పట్టణంలోని ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో మాదిరి ప్రిథ్వీరాజ్ గారు ఉత్తరాది ప్రజలకు చెరుకును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పటాన్చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్న నియోజకవర్గంగా నిలిచిందని చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఈ నియోజకవర్గంలో నివసిస్తున్నారు. అందరి సంక్షేమం మరియు ఆర్థిక అభ్యున్నతి కోసం తన సంస్థ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చిట్కుల్ లో ఘనంగా సమకాంగ్రెస్ను

# ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

- బీసీ కులగణన దేశానికి ఆదర్శం:
- ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రజల కుల,ఆర్థిక, ఉపాధి,రాజకీయ స్థితిగతులపై అంచనా
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- దేశానికి రోల్ మోడల్ బీసీ కులగణన..
- సర్వే తో బీసీ లకు సామాజిక న్యాయం..
- ఆర్థిక స్థితిగతుల సేకరణతో ఉపాధి అవకాశాలు ఉద్యోగుల కల్పనకు రూట్ క్లియర్..
- నీలం మధు ముదిరాజ్..
- అట్టహాసంగా పటాన్చెరు మండల్ చిట్కుల్ గ్రామంలో ప్రారంభమైన కుల సర్వే కార్యక్రమం..
- కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ కళాకారులచే మంత్రికి ఘన స్వాగతం..
- ఆకటుకున్న డప్పు, డోలు, బోనాల కళాకారుల నృత్యాలు















**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే-బీసీ కులగణన దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల్ చిట్కుల్ గ్రామంలో మొదలైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా చిట్కుల్లోని చాకలి ఐలమ్మ విగ్రహనికి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సర్వే తో కులాల వారిగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రిజర్వేషన్లను పెంచడానికి బీసీ కులగణన దోహదపడుతుందన్నారు. బీసీ కులగణనతో బీసీలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సర్వే ఆర్థిక స్థితిగతుల అంచనాతో ఆయా వర్గాల వారికి ఉపాధి ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. బ్రిటిష్ కాలంలో 1931 వ సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత దేశంలో మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టామని వివరించారు. బీసీలకు అన్ని రకాల ప్రాధాన్యత పెంచే ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని మొదలయ్యేలా సూచనలు ఇచ్చారని తెలిపారు. ఈ సర్వే నిర్వహణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 85 వేలకు మంది పైగా ఎమ్యునరేటర్లను నియమించామని ఒక్కొక్క ఎమ్యునరేటర్ 150 కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారన్నారు. ఒక్కొక్క కుటుంబ సర్వే పూర్తి చేయడానికి అరగంటకు పైగా సమయం పడుతుందని తెలిపారు. ప్రజలు ఎమ్యూనరేటర్లకు పూర్తిగా సహకరించి తమ సమగ్ర వివరాలను అందించాలని కోరారు. మన కుటుంబాల ఆర్థిక స్థితిగతుల వివరాల్ని ప్రభుత్వానికి అందజేసేందుకు కష్టపడుతున్న సిబ్బందికి కాంగ్రెస్ కార్యకర్తలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ జనగణన దేశానికే రోల్ మోడల్ అని కొనియాడారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో బీసీ కులాల లెక్క తేలడంతో పాటు బీసీ వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లలో అవకాశాలు పెరుగుతాయి అన్నారు.

ప్రజల ఆర్థిక స్థితిగతులపై అంచనాకు వచ్చి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడానికి వీలు పడుతుందన్నారు. ముఖ్యంగా కులవృత్తుల లెక్క తేలడంతో పాటు వారికి ఆయా కులవృత్తుల్లో ప్రోత్సాహం అందించి ఆర్థిక సహాయం అందించడానికి మార్గం సులువవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంత్రి కొండా సురేఖ లాచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డీఫీఓ శ్రీధర్ రావు,పటాన్ చెరు తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి,ఎంపీవో హరి శంకర్ గౌడ్, చిట్కుల్ ఈఓ కవితతో పాటు జిల్లా, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ వివిధ మండల, బ్లాక్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది ఆదనపు కలెక్టర్ నగేష్



వాస్తవం తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) బుధవారం చిల్పిచేడ్ మండలంలో చండూరు గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పలు సూచనలు చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు 2500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు ప్రక్రియ సవ్యంగా జరగాలని, సరైన తేమ శాతం తోనే కొనుగోలు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లయితే మద్దతు ధర లభ్యం అవుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబసర్వేసందర్శించి.నఅదపు కలెక్టర్ నగేష్..

వాస్తవ తెలంగాణ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) చిల్పిచేడ్ మండలం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ .జిల్లాలో సమర్థవంతంగా సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే కొనసాగుతుందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు .సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా చిల్పిచేడ్ మండలం గ్రామంలో, క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు అద నపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో నేటి నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తాసిల్దార్ ముసాదిక్, డి ఎల్ పి ఓ సాయిబాబా సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, గణకులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర,కుటుంబసర్వేకైవచ్చేఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా.. మెదక్ జిల్లా. టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు . జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫార్మ్ ప్రకారం వివరాలనుసేకరిస్తారన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్ల ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు . . మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా..ఇంటినిసందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం టేక్మాల్ తాసిల్దార్ తులసి రామ్, మండల అభివృద్ధి అధికారి విటల్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

# నాగారంలో ఇంటింటా కులగణాంక సమగ్రా కార్యక్రమం ప్రారంభించిన ఎంఎల్ఏ మల్లారెడ్డి...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో మేడ్చల్ ఎమ్మెల్యే చేమకూర మల్లారెడ్డి చేత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా సామాగ్ర కులగణనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతీ ఒక్కరికీ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పథకాలు అందలన్నా, రాజకీయా అసమానతలు తొలగాలంటే కూలగణన జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కమిషనర్ ఏ. భాస్కర్ రెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్స్, బిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కౌకుట్ల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు బండారు శ్రీకాంత్ యాదవ్,కార్యదర్శులు నిమ్మల శ్రీనివాస్, మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్, మరియు మున్సిపల్ ఆధికారులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద స్వతంత్ర సమరయోధుల ఆశయాల సాధనకై రిలే నిరాహార దీక్ష చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపే కలెక్టర్ కార్యాలయం వద్ద స్వాతంత్ర సమరయోధుల ఆశాల సాధనకై, రిలే నిరాహార దీక్ష చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, సంగారెడ్డి జిల్లా పి.ఎస్.ఎస్.ఎమ్ అధ్యక్షులు పి సంగమేశ్వర్,యువజన సంఘం నాయకులు వడ్ల శ్రీకాంత్ మరియు ఫ్రీడమ్ ఫైటర్ల ఆశయాల సాధనకై పోరాడే సభ్యులు వివిధ ప్రజా సంఘాల సభ్యులు. ఈ తరుణంలో ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ కాంటస్తేడ్ ఎమ్మెల్యే.ఎంపీ మాట్లాడుతూ స్వతంత్రము సాధించుకొని 75 ఏళ్లు గడిచినా కూడా తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్ల నుండి ప్రభుత్వ యంత్రాంగంలో రోజురోజుకు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం పెరిగిపోతుందని ఇట్టి విషయంలో త్వరలోనే ప్రభుత్వ యంత్రాంగంలో ప్రక్షాళన కొనసాగిస్తామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ అహర్నిశలు పనిచేస్తుందని రిలే నిరాహార దీక్ష సందర్భంగా ఒక ప్రకటనలో తెలియజేస్తూ ముందు ముందు తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ రిలే నిరాహార దీక్షను పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్య విలువలు కాపాడి స్వతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ కేటాయించిన 10 పది ఎకరాల పట్టా సర్టిఫికెట్ ను ధరణిలో చేర్చి పట్టా పాస్ బుక్కులు మంజూరు చేసి ఫ్రీడమ్ ఫైటర్ ఆశయాల సాధనకై పిరమిడ్ ఆకృతిలో క్షేత్ర నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈరోజు రిలే నిరాహార దీక్షలో చేపట్టిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇట్టి విషయంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న నిర్లక్ష్యాన్ని రూపుమాపేందుకు ఢిల్లీలో నవంబర్ 10,11న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ యొక్క రిలే నిరాహార దీక్షలో ఎం మల్లేశం పెండ్యాల రవికుమార్ మరియు వివిధ ప్రజాక్షేత్ర సంఘాలు పాల్గొన్నాయి.



# సంగారెడ్డి జిల్లా డిఎస్పి ఏ.సత్తయ్య మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించిన బిసివై పార్టీ ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఏ.సత్తయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల విలువలను గుర్తించి వారి యొక్క ఆశయాల కోసం, సాధన కోసం స్వాతంత్ర సమరయోధుల యొక్క బాటలో నడవడం ఎంతో ఆనందదాయకమని సంగారెడ్డి జిల్లా డీఎస్పీ ఏ సత్తయ్య కొనియాడారని తెలియజేశారు. ఈ సందర్భంలో స్వతంత్ర సమరయోధుల కోసం వేసే ప్రతి అడుగులో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా, అవినీతిని అంతం చేసే విధంగా ముందుకెళ్తామని తెలియజేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నవంబర్ 10, 11న సత్యమేవ జయతే మహా ధ్యాన ధర్నా నిర్వహించి తెలంగాణ ప్రజానీకానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందించే విధంగా గొప్ప పేరు తీసుకొస్తామని, తెలంగాణ ప్రజానీకానికి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పి సంగమేశ్వర్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అంజయ్య

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మంత్రులు కొండా సురేఖ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా గుల్ల అంజయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారమని తెలిపారు. జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్కు సూచించారు. ఇద్దరు మంత్రులు కలిసి నాకు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అప్పగించడం నా యొక్క బాధ్యత అని ఆయన తెలిపారు ప్రతి గ్రామాలలో పట్టణాలలో గాని గ్రంథాలయాల బాధ్యతను నా మీద ఉంచినందుకు నేను అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నా మీద పెట్టినటువంటి నమ్మకాన్ని మంత్రిగారు కొండ సురేఖ గారు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు అప్పచెప్పినటువంటి పదవులను వారి మాట మీద నిలబడి గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడతానని నేను సభాముఖంగా చెబుతున్నాను. అలాగే ఈ యొక్క సమావేశానికి వచ్చినటువంటి ప్రజలకు మంత్రులకు అందరికీ నా యొక్క శుభాభివందనాలని ఆయన తెలిపారు.



# ఓల్డ్ బోయిన్ పల్లి నాయకులు సమిష్టి కృషి వల్ల అత్యంత మెజారిటీ వచ్చింది - ఎమ్మెల్యే



కూకట్ పల్లీ నవంబర్ 06(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు . ఈ సమావేశంలో కార్యకర్తలు నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామన్నారు. డివిజన్లోని బోయిన్ చెరువు అభివృద్ధి పనులు రోడ్లు డ్రైనేజీ పనులు మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి సమస్యలను రాకుండా చూసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో నియోజకవర్గం పైన ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకోవడం దారుణమని అదేవిధంగా అధికారులు పనులు చేయకుండా నిర్లక్ష్య వైఖరికి పాల్పడుతున్నారన్నారు. డివిజన్ లో వీధిలైట్ల కోసం అధికారులను సంప్రదించగా రెండు నెలల సమయం పడుతుందని చెప్పడం విడ్డూరమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రజలు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ ప్రభుత్వంలో 6 గ్యారంటీలను గాలికి వదిలేసి గారడి చేయడం తప్ప అభివృద్ధి దృష్టిసారించలేదని ప్రభుత్వ ఏర్పడి సంవత్సరకాలం దగ్గరవుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సమావేశములో ఇర్ఫాన్ , నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, బాలరాజ్, ఎజాజ్, జంగయ్య, ఉదయ్ యాదవ్, అవినాష్, లలిత, అనురాధ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మున్సిపల్ కార్యాలయంలో హెల్మెట్ల పంపి కార్యక్రమం




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ని మున్సిపల్ కార్యాలయంలో హోప్ హాస్పిటల్ మరియు తెలంగాణ యువజన సంఘాల స అన్మితి ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హోప్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కృష్ణమూర్తి మున్సిపల్ ఏఈ రఘు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు మరియు డి సి ఐ సి చైర్మన్, ఆర్మీ వెల్ఫేర్ బోర్డు మెంబర్ అయిన డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ, ఇతరులు పాల్గొని ప్రసంగించారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి నినాదం ఈరోజు ఈ సంగారెడ్డి నుంచే ప్రారంభం అవ్వాలని అనుకోకుండా జరిగే ప్రమాదం నుంచి ఈ యొక్క హెల్మెట్ కాపాడుతుందని ప్రమాద సమయంలో తలకు బలమైన గాయాలు కాకుండా కాపాడుతుందని ప్రమాద సమయంలో కాళ్లకు చేతులకు దెబ్బలు తగిలినా కోలుకోవచ్చని తలకు బలమైన గాయం అయితే కోలుకోలేమని ఆర్థికంగా కూడా మన కుటుంబానికి నష్టమే అని పంపిణీ చేసిన హెల్మెట్లను విధిగా అందరు తప్పకుండా ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ వర్కర్స్ ఎంప్లాయిస్ శానిటేషన్ విభాగానికి సంబంధించిన వాళ్ళు తదితర సంఘాలకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేసినారు

# సమగ్ర కుల గణన సర్వేకు ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి మంత్రి దామోదర రాజనర్సింహ కొండా సురేఖ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రులు రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రి కొండా సురేఖ గారు తెలిపారు. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి లోని విద్యానగర్లో సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వేను ఈరోజు అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సర్వే ను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని ప్రతి కుటుంబ సభ్యులు వచ్చి అధికారులకు సహకరించాలని అనంతరం ఎమునోరేటర్లకు సూపర్వైజర్లకు కేటాయించిన ఏరియాల్లో సర్వే చేస్తారని వారు తెలిపారు. ఇంటిట సర్వే చేయడం వలన ప్రతి ఇంటికి మేలు జరుగుతుందని మంత్రి తెలిపారు.



# కలెక్టరేట్ ముందు పంచాయతీ కార్మికుల ధర్నా

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలని కోరారు. ఎన్నిసార్లు ధర్నాలు చేసిన ఎన్నిసార్లు రోడ్డు ఎక్కిన ఎన్నిసార్లు కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చిన అవి ఏమైపోతున్నాయో తెలియడం లేదని సాయిలు తెలిపారు. లక్షలు లక్షలు ఇచ్చే జీతం లకు నెల ఒకటి రెండు తారీకున వేస్తారు లేదంటే పండగలు వస్తే ముందే వేస్తారు మరి పంచాయతీ కార్మికులకు అసలు జీతాలే ఇవ్వకుండా ఉంటే ఎలా అని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.



# కేటీఆర్ గత పది సంవత్సరాల దరిద్రమైన పాలన ప్రజలు ఇంకా మరిచిపోలేరు - డా. సత్యం శ్రీరంగం.

కూకట్ పల్లీ నవంబర్ 06(వాస్తవ తెలంగాణ ) తెలంగాణ రాష్ట్రంలో బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని, కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం హైదరాబాద్ నగరానికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందడానికి కారణం, రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది 2004 -2009 వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కేటీఆర్ ఆదాయం గురించి చెప్తున్నారు గత సంవత్సరం కంటే ఈ జులై సెప్టెంబర్ నెలలో 19500 యూనిట్ల ప్లాట్లు అమ్మడం జరిగిందని, దాదాపుగా గతేడాది కంటే ఏడు శాతం అధికంగా ఆదాయం వచ్చిందని రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, రెవిన్యూ రికార్డ్స్ చెప్తున్నాయని అన్నారు. కేటీఆర్ బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని అంటున్నారు హైటెక్స్ లో నేరేడ్కో ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో పెడితే ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చి బిల్డర్లకు మనో ధైర్యాన్ని కల్పించి మీకు తోడుగా ఉంటామని మీరు చేపట్టే అన్ని కార్యక్రమాలకు మేము అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకి వ్యాపారస్తులకు అందరికి అనుకూలమైన ప్రభుత్వమని అన్నారు. కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని అన్నారు. హైడ్రా అనేది స్వచ్ఛమైన హైదరాబాద్ నగరాన్ని అందించడానికి నాళాలు, చెరువులు కబ్జాలు, అక్రమ కట్టడాలు అరికట్టడానికి, ప్రభుత్వ భూములు కాపాడడానికి తీసుకొచ్చిందని అన్నారు. ఈ హైదరాబాద్ నగరం బ్రష్టు పట్టడానికి, చెరువులు నాళాలు కబ్జాలకు, అక్రమ కట్టడాలకు మీ ఎమ్మెల్యేలు మీరే కారణం కాదా అని ప్రశ్నించారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ కమీషనర్ గా ఇ.సుధీర్ కుమార్

**– శుభాకాంక్షలు తెలిపిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ**



వర్ధన్నపేటప్రతినిధి:వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఇ.సుధీర్ కుమార్ బుధవారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ,వార్డు కౌన్సిలర్లు కమీషనర్ సుధీర్ కుమార్ కు పూల బొకే అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,మంచాల రామకృష్ణ,తుమ్మల రవీందర్,తోటకూరి రాజమణి,బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, మాజీ కోఆప్షన్ నెంబర్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్దన్నపేట మండల అధ్యక్షుడు అన్వర్, నాయకులు బిక్షపతి,శ్రీనివాస్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో మాల్ గ్రామపంచాయతీకి ఎల్ఈడి బల్బులు మంజూరు చేయడమైనది

యాచారం నవంబర్ 6 యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీకి ఎంపీ నిధుల నుంచి మాల్ గ్రామపంచాయతీకి ఎల్ఈడి బల్బులు మంజూరు చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో ఈరోజు మాల్ గ్రామపంచాయతీ సిబ్బందికి ఎల్ఈడి బల్బులు బిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాచారం మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ హై స్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ ముద్దం శ్రీనివాస్ మెట్టు బుచ్చయ్య రాజు మచ్చ ఐలయ్య గిరి ముత్యాలు చిన్నోల జంగయ్య యాపర్ల రాజిరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## 5000 రూ ఆర్థిక సహకారం అందించిన మూటపూర్ గ్రామ మాల సంఘం సభ్యులు



నిర్మల్ మండలంలోని మూటాపూర్ గ్రామ మాల సంఘం సభ్యులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, కుంటోళ్ల వెంకట స్వామి మాట్లాడుతూ వర్గీకరణ వ్యతిరేక పోరాట ఉద్యమానికి మోటాపూర్ మాల సంఘం సభ్యులు అందించిన ఆర్థిక సహాయం చాలా గొప్పదని మాలలంతా ఐక్యంగా ఉండి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని మాలల హక్కుల కోసం పోరాడాలని అందుకు సహాయం అందజేసిన మూటాపూర్ గ్రామ మాల సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాయకులు ఎల్మాల రాజేశ్వర్,పురుషోత్తం, ఎక్స్ సర్పంచ్ చంద్ర శేకర్, రాములు, సంతోష్, అశోక్, సాయన్న, రాజేందర్, నవీన్, అశోక్ తదితరులు ఉన్నారు

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు.

మహేశ్వరం, ప్రతినిధి, నవంబర్ 6 నేడు కేబీ తండా గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ చక్రపాణి తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కేబీ తండా అగ్రికల్చర్ ఫీడర్లలో చెట్ల కొమ్మలను తొలగించుటలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## నల్ల నరసింహులు సేవలు మరువలేనివి.

**– సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి.**
**– పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్.**

మహేశ్వరం, ప్రతినిధి, నవంబర్ 6: నల్ల నరసింహులు సేవలను మరువలేనివని సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పాశం యాదగిరి అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి లో జరిగిన ఆయన విగ్రహావిష్కరణలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్ల నర్సింహులు ఆయన పోరాట ప్రతిభను చాటుకున్నారని వారు తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, పద్మశాలీల ముద్దుబిడ్డ అలుపెరుగని పోరాట యోధుడు, నల్ల నరసింహులు అటు తెలంగాణ సమాజానికి కాకుండా, పద్మశాలి సంఘానికి తీరని లోటు అని వారు ఆయన సేవలను కొనియాడారు.



ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. అనంతరం ఆయన కుమార్తె సిహెచ్ అరుణ కు మెమెంటో ను అందజేసి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5000 రూ ఆర్థిక సహకారం అందించిన మూటపూర్ గ్రామ మాల సంఘం సభ్యులు

నిర్మల్ ప్రతినిధి నవంబర్ 6 నిర్మల్ మండలంలోని మూటాపూర్ గ్రామ మాల సంఘం సభ్యులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, కుంటోళ్ల వెంకట స్వామి మాట్లాడుతూ వర్గీకరణ వ్యతిరేక పోరాట ఉద్యమానికి మోటాపూర్ మాల సంఘం సభ్యులు అందించిన ఆర్థిక సహాయం చాలా గొప్పదని మాలలంతా ఐక్యంగా ఉండి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని మాలల హక్కుల కోసం పోరాడాలని అందుకు సహాయం అందజేసిన మూటాపూర్ గ్రామ మాల సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాయకులు ఎల్మాల రాజేశ్వర్,పురుషోత్తం, బక్కూరి రవీందర్,ఎక్స్ సర్పంచ్ చంద్ర శేకర్, రాములు, సంతోష్, అశోక్, సాయన్న, రాజేందర్, నవీన్, అశోక్



తదితరులు ఉన్నారు

## పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

టేక్మాల్ ప్రతినిధి మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని పశువులకు వచ్చే వ్యాధులను అరికట్టడంలో పశుసంవర్ధక శాఖ అధికారులు విశేష కృషిలను చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలో పశు వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి పశువులకు కాలానుగుణంగా వేయవలసిన వ్యాక్సినేషన్ వివరాలను అడిగి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్య సేవల విభాగం పశుసంవర్ధక



కార్యకలాపాలను మెరుగుపరచడం మరియు విస్తరించడం మరియు నాణ్యమైన పశువైద్య సేవలను అందించడంపై దృష్టి పెడుతుంది. డిపార్ట్‌మెంట్ డెయిరీ (పాల ఉత్పత్తులు) మరియు పశుగ్రాసం, పౌల్ట్రీ, పందుల పెంపకం మరియు మేకల పెంపకం, ఉత్పత్తులు, శిక్షణ మరియు ఆరోగ్య సేవల అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పశు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్, గంజాయి మరియు బెట్టింగ్ పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

**– బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్**



నాంపల్లి నవంబర్ 06 డ్రగ్స్,గంజాయి మరియు బెట్టింగ్ చేసే వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా మీడియాతో వారు మాట్లాడుతు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకీ చిన్న వయసులో బానిసలుగా మారుతున్నారు. విద్యార్థులు, యువకులు జీవితాలు అగం అవుతున్నాయని మండి పడ్డారు. పట్టణ ప్రాంతలతో దిటుగా గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రభావం చూపుతున్న వైనం. పైసల కోసం కుటుంబ సభ్యులని ఇబ్బంది పెట్టలసిన పరిస్థితి ఏర్పడుతుంది. లేకపోతే అప్పులు చేస్తున్నారు. ఆన్లైన్ యాప్ లతో కూడా లోన్ తీసుకొని అది కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే లోన్ మరియు బెట్టింగ్ యాప్ లను వెంటనే బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. నేటితరం విద్యార్థులని, యువకుల జీవితాలని దృష్టిలో ఉంచుకొని డ్రగ్స్, గంజాయి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని అరికట్టాలి అని డిమాండ్ చేశారు.

## అండర్ -19 రాష్ట్రస్తాయి ఖో -ఖో పోటీలకు సింగం నందిని ఎంపిక

మాడుగులపల్లి/ నల్గొండ/ నవంబర్ 06: మాడ్గులపల్లి మండలంలోని కనేకల్ గ్రామనికి చెందిన సింగం నందిని 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ అండర్ -19 పోటీలకు జరిగిన సెలక్షన్స్ లో కన్నెకల్ జిల్లా పరిషత్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని ఎంపికైనట్లు తెలిపారు. నవంబర్ 8నుంచి 10 తారీకులలో సికింద్రాబాద్ లోని వెస్లీ జూనియర్ కళాశాల జరిగే రాష్ట్ర స్థాయి ఖో -ఖో పోటీలకు ఎంపికైనందున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నన్నూరు నాగిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆమెకు క్రీడల పై ఉన్న ఆసక్తిని ఎంతగానో అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు అనేది శారీర ద్రావిడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఈ స్కూల్ నుంచి సెలెక్ట్ కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు వ్యాయమ ఉపాధ్యాయుడు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు కార్లో, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, శ్యాం సుందర్, మల్లయ్య, సరస్వతి, లు అభినదించారు.



## మహారాష్ట్ర దీగ్రస్ నియోజకవర్గం పార్టీ పెద్దలతో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



జిల్లా ప్రతినిధి మహారాష్ట్ర యావత్మాల్ జిల్లా బిలిఎంపీ సంజయ దేశముఖ్ ని, పవన్ జైస్వాల్ ని మర్యాదపూర్వక కంగా కలిసినా , దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్రం వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా వారు ఇరువురు దీగ్రస్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు ఎన్నికల ప్రచారానికి కేవలం 15 రోజులే మిగిలి ఉందని వ్యూహాత్మక ప్రచార నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్ రావు ఠాక్రే ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, శివసేన పార్టీ పెద్దలు ఉద్ధౌఠాక్రే, ఎన్సిపి పార్టీ పెద్దలు శరద్ పవర్ మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గొల్ల అంజయ్య

**– సన్మానించిన టేక్మాల్ కాంగ్రెస్ నాయకులు**



టేక్మాల్ ప్రతినిధి అశోక్.. సంగారెడ్డి జిల్లా గ్రంధాల చైర్మన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి మరియు గొల్ల అంజయ్య చైర్మన్ గారికి టేక్మాల్ మండల కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాన్ కిషన్, ఆకులపల్లి పాపయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర గౌడ్, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు భక్తుల కిషోర్, ధన్నారం సత్యనారాయణ, మరి కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## జోరందుకున్న ఇంటింటి ప్రచారం

వనపర్తి జిల్లా దీగ్రస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం జోరందుకుందిలి దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా నియమింపబడ్డ ఎమ్మెల్యే అలయన్స్ పార్టీలైన శివసేన, ఎన్సిపి పార్టీ పెద్దలతో కలిసి తమ అభ్యర్థి మాణిక్ రావ్ ఠాక్రే ని గెలిపించాలని ఇంటింటి



ప్రచారం చేపట్టారు హస్తం గుర్తుకే తమ విలువైన ఓటు వేసి కాంగ్రెస్, శివసేన, ఎన్సిపి ఉమ్మడి అభ్యర్థి అయిన మాణిక్ రావ్ ఠాక్రే ని గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు ఈ ప్రచార కార్యక్రమంలో అలయన్స్ పార్టీల పెద్దలు తెలంగాణ రాష్ట్ర నాగర్ కర్నూల్ ఎంపీ.డాక్టర్ మల్లు రవి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రమాణ స్వీకారం ఆహ్వానము

టేక్మాల్ ప్రతినిధి మెదక్ జిల్లా టేక్మాల్ మండల కాంగ్రెస్ నాయకులకు తెలియజేయునది ఏమనగా తేదీ 7-11-2024 నాడు గురువారం ఉదయం 11:30 గంటలకు వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా నియమితులైన శ్రీ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంది. కావున ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దావోదర్ రాజనరసింహ గారు పాల్గొన్నానున్నారు. కావున ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేగలరని కోరుతున్నాము.



## గుమ్మడం గ్రామంలో ముదిరాజు బిడ్డలు 10 లక్షల చేప పిల్లలను వదలడం జరిగింది

వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి ఆదేశానుసారం పెబ్బేరు మండలం కృష్ణానది బ్యాక్ వాటర్ గుమ్మడం గ్రామంలోని ముదిరాజ్ బిడ్డల అభివృద్ధి కొరకై ఈరోజు 10 లక్షల చేప పిల్లలను ప్రముఖ నాయకులు అందరూ కలిసి వివిధ రకాల చేప పిల్లలను వదలడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి పెబ్బేరు మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదినిపాండేశ్వర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మండల యువజన అభ్యర్థి యం. రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి డైరెక్టర్ నరసింహ మాజీ డైరెక్టర్ రాములు బుర్రమోని రాములు శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు బీరం రాజశేఖర్ రెడ్డి గుమ్మడం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద లక్ష్మయ్య మాజీ ఎంపిటిసి కురుమన్న ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల వెంకటరామిరెడ్డి పరశు రాముడు వెంకటేశ్వర్లుగారు, మల్లయ్య రాజుగారు మహేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది





Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794